## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది: 15.02.2021.**

**<u>సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో u/S 144 (2) Cr.P.C క్రింద నిషేధాజ్ఞలు అమలు</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని స్టేట్ గెస్ట్ హౌస్ రోడ్, రైతు బజారు రోడ్, గోపాల్ రెడ్డి రోడ్, నక్కల రోడ్ మరియు డోర్నకల్ రోడ్‌లలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా మరియు సజావుగా ట్రాఫిక్ నడవడానికి పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో **50 రోజులపాటు అనగా ది.16.02.2021వ తేదీ నుండి ది.06.04.2021వ తేదీ వరకు u/S 144 (2) Cr.P.C** క్రింద నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయి.

నిషేధాజ్ఞలు అమలులో ఉన్న సమయంలో పైన తెలిపిన ప్రదేశాల నుండి 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం గుమిగూడరాదు, కర్రలు, యితర మారణాయుధాలు ధరించి తిరగరాదు. ఈ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొనబడును.

-- xx --